విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 21, మార్చి 2025

ఇంటి స్థలాలు ఇచ్చేవరకు తగ్గేదేలే

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేవరకు పోరాటం సాగిస్తామని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో అర్జీదారులతో ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ ప్రియదర్శినికి వ్యక్తిగత అర్జీలు అందజేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను గుర్తించి తప్పక వారికి ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ఒక్కో ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉంటూ జీవిస్తున్నారు. అటువంటి వారిని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాలలోని వార్డులలో పర్యటించి తిరిగి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. నంద్యాల పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి, పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాథ్, నాయకులు సుబ్బరాయుడు, మా భాష, మాలిక్, హుస్సేన్‌లతో పాటు 150 మంది ఇంటి స్థలాల అర్జీ దారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విజయానికేతన్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-పాణ్యం : మండల కేంద్రంలో గల విజయానికేతన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రామేశ్వర్ అనే విద్యార్థి ఇస్కాన్ సంస్థ జనవరిలో నిర్వహించిన ప్రతిభాన్వేషణ పరీక్షలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఏప్రిల్ 24న బెంగళూరులో నిర్వహించే ఇస్రో సమ్మేళనానికి ఎంపిక అయినట్లు పాఠశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ మురారి వేణుగోపాల్, కోఆర్డినేటర్ బ్రహ్మం ఇస్కాన్ ప్రతినిధుల చేతుల మీదుగా సైకిల్‌ను బహుమతిగా అందించారు. మురారి మరియు బ్రహ్మం మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చు అని చెప్పారు. చివరగా పాఠశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నవోదయ సైనిక పాఠశాలల ప్రవేశపరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకుని వస్తున్నారని ఆ విధంగా కృషి చేస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందిస్తున్నట్లు చెప్పారు.

మూతపడ్డ మరుగుదొడ్లను తెరిపిస్తాం..

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు ఆర్టీసీ బస్టాండ్‌లో మూతపడ్డ మరుగుదొడ్లను రెండు, మూడు రోజుల్లో పునఃప్రారంభించడానికి ప్రయత్నం చేస్తానని ఆత్మకూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రెండేళ్లుగా మరుగుదొడ్లు మూతపడ్డాయని, మహిళల కష్టాలు మీకు కనబడలేదా అంటూ గురువారం విశాలాంధ్రలో కథనము ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆర్టీసీ డిఎం గతంలో మరుగుదొడ్ల నిర్వహణ చేపట్టిన వ్యక్తులను పిలిపించి వారితో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో మరుగుదొడ్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మరుగుదొడ్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంకు చిన్నదిగా ఉండటం వల్ల, తొందరగా నిండి వాటర్ బయటికి వస్తుండడం వల్ల దుర్వాసన ఏర్పడుతుందని, ఈసమస్య పరిష్కారం కోసము సెప్టిక్ ట్యాంక్ పెద్దదిగా నిర్మించే చర్యలకు పూనుకుంటామని, అలాగే బస్టాండ్‌లో సివిల్ పనులు చేపట్టడానికి అంటే సిమెంట్ ప్లాట్ఫామ్, సిమెంటు రోడ్డు నిర్మాణం, మిగతా పనుల కొరకు ప్రతిపాదనలు తయారు చేశామని, తొందరలో శాశ్వత పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

అసోసియేషన్ అధ్యక్ష పదవికి నామినేషన్లు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. బార్ అసోసియేషన్ కాలపరిమితి ముగియడంతో తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి అధ్యక్ష పదవికి నామినేషన్ వేశారు. కాగా మురళీధర్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రమణయ్య, సీనియర్ న్యాయవాదులు శ్రీనాథ్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, మురళీధర్ గౌడ్, రామచంద్ర యాదవ్, హెచ్చివి శేఖర్ బాబు, వెంకటేశ్వర్లు, కె.వి.వరప్రసాద్, బాబా ఫక్రుద్దీన్, దాదాపీర్, డిసి విజయ్, సుదర్శన్, లత, సువర్ణ, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు

విశాలాంధ్ర - పాములపాడు : రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేసినట్టు ఎంఈఓ బాలాజీ నాయక్ గురువారం తెలిపారు. పైన తెలిపిన తరగతులలో చేరదలుచుకున్న మండలంలోని విద్యార్థినీలు ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు https://apkgbv.apcfss.in/ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 70751 59996, 70750 39990 నంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

రెండు జనరిక్ ఫార్మసీ యూనిట్లు మంజూరు..

విశాలాంధ్ర - పాములపాడు : బీసీ కార్పొరేషన్ ద్వారా జనరిక్ ఫార్మసీస్ 2యూనిట్స్ ఏర్పాటు చేయుటకు మండలానికి సంబంధించి మండల కేంద్రమైన పాములపాడులోని యూనియన్ బ్యాంక్‌కు కేటాయించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ గురువారం తెలిపారు. బీసీ, ఈ డబ్ల్యూ ఎస్‌కు చెందిన డి ఫార్మసీ, బి ఫార్మసీ విద్యార్హతలు కలిగిన లబ్ధిదారులు 22/3/25 తేదీ వరకు apobmms. apcfss దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

అడ్మిషన్‌ల దరఖాస్తుల గడువు పెంపు

విశాలాంధ్ర-పాణ్యం : మహాత్మ జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో జూనియర్ ఇంటర్మీడియట్,ఐదవ తరగతి బ్యాక్ లాక్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తు తేదీని ఈ నెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు పెంచడం జరిగిందని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నంద్యాల జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను ఈనెల 25వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా సమర్పించాలన్నారు.ఇతర సమాచారం కొరకు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నంద్యాల జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ ఫ్లోరమ్మ 98665 59668,9440725929 నెంబర్లను సంప్రదించగలరన్నారు.

డాక్యుమెంటు పోయినది

పి.ఇందిరమ్మ భర్త పి.చంద్రహాస రెడ్డి, వయస్సు 72 సం॥లు, రాజా స్ట్రీట్, అవుకు గ్రామం & మండలం, (ప్రస్తుతం నంద్యాల జిల్లా) కర్నూలు జిల్లా. హాస్పిటల్ నిమిత్తం అవుకు నుంచి కర్నూలుకు బస్సులో వెళు తుండగా డాక్యుమెంట్ నెం. 4292/2005 పోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.

సెల్ : 9550993456

ఎవ్వరైనా, ఎప్పుడైనా..

మా వైపు చూశారా..!

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రతి గ్రామంలో స్వచ్ఛతే లక్ష్యంగా చేసుకొని నెలకు ఒకరోజు అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి స్వచ్ఛత కార్యక్రమాలైనా తడి పొడి చెత్తలను, మురుగు దిబ్బలను, డ్రైనేజీ కాలువల పైన నిర్వహిస్తున్నారు. ఇంత చేస్తున్నప్పటికీ కొన్ని గ్రామాలలో ఇప్పటికీ మురుగు దిబ్బలు, పేడ దిబ్బల నుంచి దుర్వాసన వెదజల్లుతూ ఉండడం ఒక వంతు అయితే ఏకంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ముళ్లపొదలు పెరుగుతూ పోతు స్వచ్ఛత చేస్తున్న మీలో ఎవరైనా.. ఎప్పుడైనా మమ్మల్ని చూశారా అంటూ నవ్వుకుంటున్నాయి. మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ దగ్గర ఉన్న ప్రధాన రహదారి ప్రక్కనే ముళ్ళకంప చెట్టు రోజురోజుకు పెరుగుతూ పెద్ద వృక్షంగా మారుతుంది. ప్రధాన రహదారి వెంట నిత్యం వాహనదారులు, బాట సారులు, వ్యవసాయ కూలీలు , అటు మహానందికి, ఇటు అహోబిలానికి వెళ్లే భక్తులు ,ముఖ్యంగా ఊరిలో వందలాది మంది విద్యార్థులు నడుచుకుంటూ ఈ ముళ్ళ కంప చెట్టు వద్ద నుంచి వెలుతుంటారు. నిత్యం వేలమంది తిరుగుతూ ఉన్నప్పటికీ ఏ ఒక్కరైనా ఏ ఒక్కరైనా దీనిని చూశారా, చూసి ఇది పెరిగి పెద్దదై పదిమందికి ఉపయోగపడే చెట్టు అనుకుంటున్నారా, పదిమందికి నీడనిచ్చే చెట్టు అనుకుం టున్నారా, స్వచ్ఛతలో ఈముళ్ళ కంప చెట్టును అధికారులు ఎందుకు గుర్తించలేకపోతున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్న సామెత అందరికీ తెలిసిందే మరి నిర్లక్ష్యం ఎందుకు ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కదశలోనే ఉన్న ఈ ముళ్ళకంపను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్నను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం తెలిపారు. ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనందున సంబంధిత ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించడమే కాకుండా విద్యార్థుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించినట్లు మండల విద్యాశాఖ అధికారి, డిప్యూటీ విద్యాశాఖ అధికారి తమ నివేదికల్లో వెల్లడించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్నపై తగు చర్యలు తీసుకోవాలని వ్రాతపూ ర్వకంగా కూడా ఫిర్యాదు చేసినట్లు నివేదికలో తెలిపారన్నారు. పాఠశాల విద్యార్థినులను విచారించగా స్కూల్ అసిస్టెంట్ అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలియజేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. గతంలో పాఠశాల హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ను తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా హెచ్చరించినప్పటికీ అతని ప్రవర్తల్లో మార్పు రాకపోవడం విచారకరమని నివేదికలో వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులపై స్కూల్ అసిస్టెంట్ యం.బొజ్జన్న ప్రవర్తన సరిగా లేని కారణంగా ఉపాధ్యాయుల నీతి, నియమావళి ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయినందున సంబంధిత స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

అమ్మకాలు తాత్కాలికంగా నిలుపుదల

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: బయో ఉత్పత్తుల కంపెనీల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు తెలిపారు. గురువారం జిల్లా వ్యవసాయ అధికారి వై.వి మురళీ కృష్ణ ఆదేశాల మేరకు ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలలో బయో ఉత్పత్తుల అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ శేఖర్ ఆధ్వర్యంలో పలు దుకాణాలను తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ న్యూ శ్రీ రాయల్ ఆగ్రో ఏజెన్సీస్, బైసాని ట్రేడర్స్, శ్రీ నంది ఏజెన్సీస్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పద్మావతి ట్రేడర్స్ దుకాణాల యందు బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన అనుమతి పత్రాలు స్టాక్ రిజిస్టర్ ,బిల్ బుక్స్, రసీదులను దుకాణంలోని నిలువలను పరిశీలించారు. కాగా సరైన ధ్రువ పత్రాలు సంతృప్తి పరంగా లేకపోవడం వల్ల బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన సుమారు 16,72,000 రూపాయల విలువ గల బయో ఉత్పత్తుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన బయో ఉత్పతులనే దుకాణ దారులు విక్రయించాలన్నారు, అదేవిధంగా బయో ఉత్పత్తుల అమ్మకాలకు అవసరమైన అన్ని ధృవ పత్రాలు కంపెనీ యజమానులు సక్రమంగా కలిగి ఉండాలన్నారు. లేనిపక్షంలో ఎఫ్‌సీవో 1985 చట్టం ప్రకారం దుకాణాల లైసెన్సు రద్దు చేయుటకు ఉన్నతాధికారులకు తెలియజేస్తామని దుకాణం దారులను హెచ్చరించారు. తనిఖీల్లో మని మోహన్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు రూ.2 లక్షల 7 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన పి.వై. రాఘవేంద్ర రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల గ్రామ టిడిపి నాయకులు సదాశివారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, అస్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల వేతనాలకు నిధులు విడుదల

- మే 2024 నుండి చెల్లింపు
- మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ.5000 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసి రూ.45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని మంత్రి విమర్శించారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

అంగన్‌వాడి కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, సిడిపిఓ సూపర్వైజర్ పద్మావతి తదితల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోషన్ బి పడాయి బి, జాతీయ విద్యా విధానం తదితర వాటిపై సంపూర్ణ అవగాహనతో కూడిన శిక్షణ మూడు రోజులపాటు కొనసాగునున్నది. ఆరు సంవత్సరాల్లోపు బాల బాలికలకు పూర్వ ప్రాథమిక విద్య, ప్రారంభ భాష,అక్షరాస్యత, సాంఖ్యాశాస్త్రం, నాణ్యమైన విద్య మెరుగు కోసం పోషన్ బి పడాయిబి కార్యక్రమం కింద తెలిపారు. బాల్య సంరక్షణ,విద్యను ప్రోత్సహించడం, బోధన విధానాలపై ప్రాథమిక అవగాహనతో అంగన్వాడి కార్యకర్తల సామర్థ్యాలను,అభివృద్ధిని పెంచడం, పౌష్టికాహారం పై అవగాహన పెంచడం తదితర వాటిని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుపై రైతన్నల చర్చలు

నాలుగు రోజులుగా గ్రామాలలో కదలిక

చెరువులను నీటితో నింపాలంటూ డిమాండ్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో ఏర్పడిన తీవ్ర వర్షాభావంతో భూగర్భ జలాలు ఖాళీ అయి కరువు దరివేస్తున్నది. పాతాలోకములో కూడా చుక్కనీరు కరువడంతో సాగుచేసిన పండ్ల తోటల పరిస్థితి అగమ్య గోచరంగా అయింది. దీంతో ఆయా గ్రామాలలోని రైతన్నలు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి సమీపాలలోని చెరువులకు నీరు తరలిస్తే కరువును తరిమేయచ్చని రైతన్నలు గత నాలుగు రోజులుగా చర్చలు సమావేశాలు జరుపుతున్నారు. మండలంలోని తిమ్మనాయిని పేట,దెయ్యాల చెరువు, సిలార్ చెరువులకు మండలం మీదుగా వెళుతున్న జిఎన్ ఎస్ ఎస్ కాలువ కోటపాడు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి పై మూడు చెరువులకు నీటిని తరలిస్తే దాదాపు 19 గ్రామాలు సుభిక్షమవుతాయని రైతన్నలు చెపుతున్నారు. మండలంలో 14 గ్రామాలు వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలంలోని ఐదు గ్రామాల రైతులకు సాగు త్రాగునీటి అవసరాలు తీరుతాయి. తీవ్ర వర్షాభావం ఏర్పడడంతో ఇప్పటికే పై మూడు చెరువులు ఎడారులను తలపిస్తున్నాయి. జిఎన్ఎస్ ఎస్ ప్రధాన కాలువ నుండి వర్షాకాలంలోవేలాది క్యూసెక్కుల నీరు తరలిపోతూ ఉంటుంది. గతంలో ఆయా పార్టీ నాయకులు కూడా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుపై హామీలు ఇచ్చారని రైతన్నలు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే చింతలాయపల్లి, చెన్నంపల్లి, అబ్దులాపురం, కోరుమానుపల్లి, తోలమడుగు,ఉమ్మయిపల్లి, మదనంతపురం తదితర గ్రామాలలోని రైతన్నలు లిఫ్ ఇరిగేషన్ ఏర్పాటుపై ఏవిధంగా ముందుకు వెళ్లాలని చర్చలు జరుపుతున్నారు. కొందరు రైతులు ఆయా గ్రామాలకు వెళ్లి రైతన్నలలో అవగాహన కల్పిస్తూ చైతన్యం చేస్తున్నారు. ఏదేమైనా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని రైతన్నలు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని ఆయా గ్రామాల రైతన్నలు వెల్లడించారు.

ఉమామహేశ్వరుడి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు. 29-10-2024 నుండి 20-3-2025 కాలానికి లెక్కించగా 29,18,630 రూపాయలునగదు వచ్చినట్లు ఈవో బి.చంద్రుడు తెలిపారు. బంగారం వెండి వెండి ఏమాత్రం రాలేదని తెలిపారు. హుండీ లెక్కింపులో బనగానపల్లె తనిఖీ అధికారి పి.హరిశ్చంద్రా రెడ్డి వారి సమక్షములో ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, సేవకులు, పోలీసు అధికారులు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఇమామ్ ఖాశిం శ్రీకాంత్

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఇమామ్ ఖాశిం (శ్రీకాంత్) అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులయినట్లు ఇమామ్ ఖాశిం తెలిపారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడుతూ తనకు అసిస్టెంట్ గవెర్నమెంట్ ప్లీడర్ గా రావడానికి సహాయ సహకారాలు అందించిన రోడ్లు భావనముల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అసిస్టెంట్ గవెర్నమెంట్ ప్లీడర్‌గా ఇచ్చారని ఈ పదవిలో తాను అందరికి సేవ అందిస్తానని చెప్పారు. అలాగే గతంలో మా తండ్రి అయినా జిన్నా ఖాశిం కూడా ఏజీపీ, ఏపీపీగా సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నాడని తెలిపారు. తాను కూడా పేదలందరికి కూడా ఉత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకుంటానని అయన తెలిపారు.

పోషణ్ బీ, పడాయి బీలపై శిక్షణ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ బి పడాయిబి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో-ఆపరేటేషన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ వారి సహకారంతో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బండి ఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సూపర్వైజర్లు సూర్యకుమారి, శివకుమారి, అంజలి, కుమారి, కోమల, రమ, వినోలియాలు పలు అంశాలపై అంగన్వాడి వర్కర్లకు శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయ్, శ్రీశైలం నియోజకవర్గం లోని మూడు మండలాలకు చెందిన అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను పండించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల ద్వారా పంటలను పండించి కలిగే లాభాల గురించి రైతులకు తెలియజేయాలని అధికారులకు పలు సూచనలు చేసిన పకృతి వ్యవసాయం అడిషనల్ షేక్ అబ్దుల్ సలాం, జిల్లా మార్కెటింగ్ ఇంచార్జ్ రవీంద్ర ఆచారి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో పర్యటించి సేంద్రీయ పద్ధతిలోని ఆకుకూరలు, కూరగాయలే కాక ఇతర పంటలను పండించేందుకు రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను బియ్యం జొన్నలు ఆహారంగా తీసుకోవడం వలన ఎన్న ఉపయోగాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అద్దాకుల శ్రీనివాసులు, పుష్పావతి, మున్ని, పక్కూరు బి,సీసీలు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న నగదును బాధితునికి అందజేసి కండక్టర్ ఐజక్ తన నిజాయితీనీ చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళ్తే ఈనెల14వ తేదీన మద్దికేర నుండి ఆళ్లగడ్డ సర్వీసులో దొర్నిపాడుకు చెందిన ప్రయాణికుడు తన బ్యాగును బస్సులో మర్చిపోయి దిగిపోయాడు. కండక్టర్ ఐజక్ డ్యూటీ అనంతరం బస్సును తనిఖీ చేయగా బస్సులో బ్యాగు కనబడగా అందులో చూస్తే రూ25వేలు నగదు దొరికింది.బస్సులో దొరికిన మొత్తం దొర్నిపాడుకు సంబంధించిన ప్రయాణికుడిగా గుర్తించారు.గురువారం డిపో మేనేజర్ ట్రాఫిక్ ఇంచార్జిశ్రీనివాసులు హెడ్‌కానిస్టేబుల్ ఆధ్వర్యంలో ప్రయాణికునికి నగదు ఇచ్చారు.

సాగునీటి కాలువలో పూడికతీత పనులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని కెసి కెనాల్ ప్రధాన కాలువ సెంట్టర్లు, ఉప కాలువలలో పూడికతీత పనులతో పాటు చెత్తాచెదారం పిచ్చి మొక్కల కారణంగా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన ప్రదేశంలో కేసీ కెనాల్ అధికారుల సమక్షంలో శుభ్రం చేసినట్లు నీటి సంఘం అధ్యక్షులు చిలకల రాం పుల్లయ్య పేర్కొన్నారు. కెసీ కెనాల్ 16వ లాకు వద్ద సెట్టర్ వద్ద కోటపాడు గ్రామ పరిధిలోని ఉపకాలువ లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేసినట్లు రాంపుల్లయ్య తెలిపారు. నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి పంట పొలాలకు సాగునీరు పెట్టుకోవాలంటే రైతులకు ఇబ్బందిగా మారినట్లు పలువురు తెలియజేయడంతో స్పందించిన సాగునీటి సంఘం చైర్మన్ కాలువలో పూడికతీత పనులు చేపట్టి చెత్తాచెదారం పిచ్చి మొక్కల తొలగించి సాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు రాంపుల్లయ్య తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 21, మార్చి 2025

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సమీక్ష

విశాలాంధ్ర - తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలిలో జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయ ఆవరణలో జరిపిన 18వ సామాజిక తనిఖీ మండల స్థాయి సమావేశం గురువారంతో ముగిసింది. ఈ సమావేశంలో 2182 పనులకుగాను తనిఖీ చేశారు. అందులో ఉపాది పనులు 2148, పంచాయితీ రాజ్ 32, ఆర్‌డబ్ల్యుఎస్ రెండింటిని గుర్తించడం జరిగినది. ఇందులో ఉపాది కింద రూ.25,03,33,592, పంచా యితీ రాజ్ కింద రూ.1,29,19,912, ఆర్‌డబ్ల్యుఎస్ కింద రూ.7,63,224 మొత్తం రూ.27,10,16,728ల బిల్లులు మంజూరు అయ్యాయి. ఇందులో ఎంతమేరా అవినీతి జరిగింతో తెలియదు కానీ, రికవరీ రూ.4,10,109, జరిమానా 3,51,500, మొత్తం రూ.7,61,689 విధించారు. ఎంతమేరా అవినీతి జరిగిందన్న విషయం స్టేట్ రిసోర్స్ పర్సన్‌ను అడుగగా, తాను మీటింగ్‌లో ఉన్నట్టు తెలిపారు.

అవినీతిని అరికట్టే అధికారులపై పత్తికొండ ఏపీడీ జులుం :జాతీయ ఉపాధి హామీ పథకం లో జరిగిన అవినీతిని అరికట్టడానికి వచ్చిన తనికీ బృందంపై అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పక్కీరప్ప జులుంను ప్రదర్శించడంపై సహత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. గురువారం 2023-24వ సంవత్సరానికి గాను మండల పరిధిలోని పెండెకల్ గ్రామంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పతకంలో జరిగిన పనులను గుర్తించి అందులో అవినీతిని బహిరంగంగా వెల్లడిస్తున్న డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ అధికారి రమేష్ బాబుపై అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్



పక్కీరప్ప జులుం ప్రదర్శించాడు. లక్షలు, లక్షలు అవినీతి జరిగినట్టు గుర్తిస్తే ఎవరు కట్టాలి అని డీఆర్పీ రమేష్ బాబుపై సీరియస్ అయ్యాడు. అవినీతిని అరికట్టాల్సిన అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ అవినీతి చేసేవారిని ప్రోత్సహించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. ఇక్కడ జరిగే ప్రతి విషయాన్ని అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు చెప్పి ఎక్స్‌క్యూజ్ చేసుకోండి అని చెప్పి రికవరీ, ఫైన్‌ను తగ్గించడం అవినీతిని ప్రోత్సహించినట్లే అవుతుందని, అది సరికాదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక అధికారే ఇలా అవినీతి చేసే వారిని ప్రోత్సహిస్తే సామాన్య ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందని అభిప్రాయ పడుతున్నారు.

అవినీతి మత్తులో ఎంజీఎన్నార్‌ఈ జీవోలు: జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో విదులు నిర్వహించే కంప్యూటర్ ఆపరేటర్ల పూర్తిగా అవినీతి మత్తులో మునిగి ఉన్నారనటంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు నిదర్శనం మండలంలో జరిగిన ఉపాధి పనులను 18వ సామాజిక తనికీ బృందంలో బయట వద్ద పచ్చి నిజాలు బుధవారం గురువారం నిర్వహించిన బహిరంగ సామాజిక తనికీ బృందం ఓపెన్ ఫామ్‌లో డిస్ట్రిక్ రీసోర్స్ పర్సన్‌లు నిర్వహిం చిన తనికీల్లో సీఓల నిర్లక్ష్యం కాస్త బయట పడింది. వీటన్నిటికీ మూల కారణం సీఓలే కారణమని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాదవీలత అన్నారు. మస్టర్స్‌లో సంతకాలు లేకున్నా, అన్ని సంతకాలు ఒక్కరే చేసినా, మూడు దినాలకు ప్రజంట్ వేసినా ఆరు దినాలకు పేమెంట్ చేయడం, ఎఫ్‌ఏ, టీఏ సంతకాలు లేకున్నా ,పని చేసిన వారి సంతకాలు లేకున్నా పేమెంట్ చేయడం,ఒకే కుటుంబంలో ఉన్నవారికి సింగిల్ జాబ్ కార్డు చేయడం,వంటివి గుర్తించడం జరిగింది ఈ విషయమై అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ కంప్యూటర్ ఆపేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వీటినట్టినీ చూడకుండా పేమెంట్ చేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కంప్యూటర్ ఆపరేటర్ లు పూర్తిగా అవినీతి మత్తులో మునిగి ఉన్నారనటం ఇంతకన్నా నిదర్శనమేముంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోతే ఇంకెంత అవినీతికైనా సింద్ధంగా తయారయ్యే పరిస్థితులు ఏర్పడుయాయని ప్రజలు వాపోతున్నారు.

ఎడమ కాలువను పొడిగించి సాగు, తాగునీరు అందించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పందికోన రిజర్వాయర్ కింద ఉన్న ఎడమ కాలువను పొడిగించి సాగు, తాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ కింద ఉన్న కుడి కాలువ ద్వారా దేవనకొండ మండలంలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ఎడమ కాలువ ద్వారా పత్తికొండ మండలంలో కేవలం 12 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేందుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎడమ కాలువను హెూసూరు, పెద్దహుల్తి పొలాల మీదుగా చిన్నహుల్తి, దేవనబండ, అటికెల గుండు, నలక దొడ్డి, జూటూరు, బిల్లేకల్, వెంగలాయ దొడ్డి వరకు పొడిగించి పనులను పూర్తి చేసినట్లయితే వేలాది ఎకరాలకు సాగునీరు, ఆయా గ్రామాల కు తాగునీరు అందుతుందన్నారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 27 వరకు గ్రామాలలో ప్రజలతో విస్తృతంగా సంతకాలు సేకరించి, 28న గ్రామసచివాలయాల దగ్గర ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పార్టీలకతీతంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాపతి, సురేంద్ర కుమార్, గౌరవ అధ్యక్షులు కారన్న, నాయకులు నాగిరెడ్డి, లక్ష్మన్న, ఉరుకుందు, ఏంగిల్స్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఈ నెల 22న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేసి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామ పరిధిలో ఉన్న రైతు పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేసి, తదుపరి బహిరంగ సభలో పాల్గొననున్న సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, భద్రత గురించి ఎస్పీతో చర్చించారు. సుమారు 4 వేల మంది వరకు బహిరంగ సభకు హాజరవుతారని, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ఉద్యోగ, ఉపాధి అవకాశాలు 75శాతం కల్పించాలని సీపీఐ నాయకులు కోరారు. స్థానిక ఓర్వకల్లు మండల ప్రజా సంఘాల ఆఫీస్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి రమేష్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్నలు మాట్లాడుతూ ఓర్వకల్లు కేంద్రంను పరిశ్రమల హబ్బుగా టీడీపీ ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. మండల కేంద్రంలో పరిశ్రమలు ఎన్ని వస్తున్నా చెప్పుకోవడానికి శిలాపలకలు ఏర్పాటు చేసుకోవడానికి తప్ప ఓర్వకల్లు మండల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మండలంలో ఉన్న ఉర్దూ యూనివర్సిటీకి రూ.230 కోట్లు నిధులు మంజూరు చేసి ఉర్దూ యూనివర్సిటీ పనులను వేగవంతం చేయాలన్నారు. మండల పరిశ్రమల్లో స్థానిక యువతకు 75శాతం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము నాయక్, హుస్సేన్ పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన డి.విష్ణు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల అధ్యక్షురాలు కె.సునీత భర్త కుందం విజయ ప్రతాప్ రెడ్డి మృత దేహానికి నియోజవర్గ సీనియర్ టీడీపీ నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి నివాళులు అర్పించారు. విజయ ప్రతాపరెడ్డి మిత్రులతో కలిసి ఈ నెల 18న తిరుమలకు వెళ్లి గుండెపోటుకు గురై అక్కడే మృతి చెందారు. స్థానిక టీడీపీ నేతలతో సమాచారం తెలుసుకున్న డి.విష్ణువర్ధన్ రెడ్డి గురువారం చనుగొండ్ల గ్రామంలో విజయ ప్రతాపరెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.టీడీపీ మండల కన్వీనర్ జే సురేష్, సాగునీటి సంఘాల డీసీ చైర్మన్, ధర్మ రెడ్డి, గాజులదిన్నె ప్రాజెక్ట్ డీసీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, ఎల్లెల్సీ చైర్మన్ గుడిపాడు మహేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పెంచికలపాడు ఎంపీటీసీ మద్దిలేటి, నేతలు గిడ్డయ్య, రామాంజనేయులు, రంగయ్య పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విద్యుత్ శాఖలో పని చేస్తున్న మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని, ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎస్సీ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప హాజరై ప్రసంగిస్తూ 18, 20 సంవత్సరాల నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడర్లుగా

చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నటువంటి విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల వలన ఉపాధి కోల్పోతున్నారన్నారు. విద్యుత్ శాఖలో ఉన్న ఉద్యోగాల ఖాళీలతో విద్యుత్ మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంటు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ల జిల్లా కార్యదర్శి ఎస్.హమీద్, నరసింహారెడ్డి, ఎమ్మిగనూరు డివిజన్ అధ్యక్షులు వీరేశ్ జిల్లా ఉపాధ్యక్షులు వేదవాసముని కర్నూల్ డివిజన్ నాయకులు శ్రీరాములు, హుసేని, కోటేశ్వరరావు, నరసప్ప, రంగన్న, ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమీజాబీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కురువ కృష్ణ ఉన్నారు.

తహశీల్దార్‌కు భయమా

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు: మండల పరిధిలో నిర్వహిస్తున్న ఇటుకుల బట్టీలలో పనిచేస్తున్న ఒప్పంద కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించలేని ఇటుకుల బట్టిలపై చర్యలు తీసుకోవడంలో తహశీల్దార్ బట్టీల యజమానానికి భయపడుతున్నాడని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజేంద్ర తెలిపారు.

అనంతరం సీపీఐ కార్యాలయ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటుకుల బట్టిలలో మర యంత్రాల మాదిరిగా పని చేస్తున్న ఒప్పంద కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రమాదశాతు మరణించిన కనీసం వారికి బీమా సౌకర్యం కానీ, ఉండడానికి ఇల్లు సౌకర్యం గాని లేదని, కూలీలలో పనిచేస్తున్న స్త్రీలు స్నానం చేయడానికి బాత్రూములను బట్టీ యజమానులు కల్పించడం లేదని వారు తెలిపారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు కల్పించలేని ఇటుకుల బట్టీలపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన, వినతి పత్రాలు ఇచ్చిన ఏమాత్రం స్పందించకుండా, దున్నపోతు మీద వర్షం పడే చందంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు.ఇటుకుల బట్టీ అంటే భయపడే పరిస్థితిలో ఉన్నారా, లేక ఇటుకల బట్టిల యజమానులు ఇచ్చే నల్ల కవర్లకు ఏమైనా అమ్ముడు పోయారా అనే అనుమానాలు వస్తున్నాయన్నారు. తాహశీల్దార్ నిజాయితీ నిరూపించుకోవాలంటే తక్షణమే ఎలాంటి బట్టీలపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు వీరేష్, సుంకన్న, మల్లికార్జున గౌడ్, ఖాజా, నరసింహులు, బాష, సుంకన్న, వరమేష్ పాల్గొన్నారు.

అనుమానాస్పద డెంగీ కేసు నమోదు

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల పరిధిలోని సంఘాల గ్రామంలో హెచ్ సుధాకర్ కుమారుడు యశ్వంత్‌కు తీవ్ర జ్వరంతో ఆసుపత్రికి వెళ్లగా అనుమానాస్పదంగా డెంగీ కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న అధికారులు డాక్టర్లతో కలిసి గురువారం కోడుమూరు నియోజకవర్గం పరిధి మలేరియా వైద్యులు రంగస్వామి తదితరులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను, వీధులను పరిశీలించి పారిశుద్యంపై చర్యలు చేపట్టారు. మురుగు నీరు తొలగించి, చెత్త చెదారం వంటివి ఎత్తివేయించి బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లించారు. చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, అప్రమత్తం చేశారు. కలుషిత నీటి వలన, పరిసరాలు అపరిశుభ్రత వలన వచ్చే రోగాలపై అవగాహన కల్పించి మెలకువగా ఉండాలన్నారు. పిల్లలు, పెద్దలు వడబోసి కాచిన నీళ్ళని తాగాలని అధికారుల ప్రజలకు సూచించారు. మిగతా గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకుపై విషయాలపై ఇంటింటికి వెళ్లి వగాహన కల్పించాలని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, సంఘాల సర్పంచ్ బి.హనుమంతు, పంచాయతీ కార్యదర్శులు సుంకన్న, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులుగా మహేంద్ర నాయుడు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లుగా బి.మహేంద్ర నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాష అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మమత నాగిరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు సమక్షంలో మహేంద్ర నాయుడు పదవి బాధ్యతలు చేపట్టారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు: మండల కేంద్రం ఆస్పరితో పాటు పలు గ్రామాలలో నెల కొన్న తాగు నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేం ద్రయ్య, సిపిఐ మండల కార్య దర్శి విరుపాక్షి లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మం డలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆస్పరి మండలంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆస్పరి, శంకరబండ, చిరుమాందొడ్డి హలిగేర, చిగళి, నగరూరు గ్రామాల త్రాగునీటి సమస్య పరి ష్కారం కోసం అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నాగనాథహళ్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం 13 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని డి.కోటకొండ, కారుమంచి, కైరుప్పల, వల్లగొండ, దొడగొండ, బైలు పత్తికొండ, కారుమంచి, కైరుప్పల ఐనేకల్, యాటకల్లు, పుటికలమర్రి గ్రామాలలో తాగు నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. తాగునీటి సమస్యను పరిష్కారానికి అధికారులు నిధులు కేటాయించి యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని నాగనాథహళ్లి వాటర్ స్కీమ్ కు ఉన్నా అక్రమ కలెక్షన్లు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ హనుమెష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, సీపీఐ సీనియర్ నాయకులు అంజనేయ, బ్రహ్మయ్య, మల్లయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - హొళగుంద: ఎంపీడీఓ కార్యలయంలో గురువారం సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో ఆదోని ఆర్డబ్ల్యూఎస్ ఈఈపద్మజ, డీఈ మల్లికార్జునయ్యకు వినతి పత్రం సర్పంచ్‌లు అందజేశారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి మాట్లాడుతూ మండలం అన్ని గ్రామంలో తాగు నీరు ప్రజలకు చాలా ఇబ్బంది గా ఉందని, కొన్ని గ్రామం వాటర్ ట్యాంక్ లేకచిన్నహ్యాట్, బీజీ హళ్లి, ఎల్లార్తి, గ్రామలకు హొళగుంద నుంచి పైపు లైను వేసి అక్కడ నుంచి ప్రజలకు తాగు నీరు అందిచలని డిమాండ్ చేశారు. సమ్మత గేరి స్టోరజి తక్కవ ఉండడం వల్ల కొన్ని గ్రామాలకు సరిగా నీరు రావడం లేదన్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో ప్రజలకు తాగు నీరు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో సర్పంచ్‌లు హేషన్ బాష, గురుపాదమ్మా, మౌలావాలి, సర్పంచ్ తనయులు గిరి మల్ల, పంపపతి, తదితులు ఫల్గొన్నారు.

కాలినడక భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: ఉగాది వేడుకలో భాగంగా శ్రీశైలానికి పాద యాత్రతో వెళ్లే కర్ణాటక భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం పట్టణంలోని చింతల మునిస్వామి ఆలయం వద్ద నిర్వాహకులు ఎల్ వెంకటేశ్వర్లు, పుట్టపాశం రామాంజనేయులు, బోయ లక్ష్మన్న, ఎస్ ఈ భాస్కర్ అన్నదాన శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు, దాతల సహాయంతో 25 ఏళ్లుగా అన్నదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాదయాత్ర భక్తులకు ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సప్లయ్ ఈరన్న, విశ్వనాథ చారి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు నామినేషన్లు

విశాలాంధ్ర-పత్తికొండ: బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నిక కోసం మొదటి రోజు నామినేషన్లు దాఖలు అయ్యాయి. గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వై.మధుబాబు ఎన్నికల అధికారి ఏ.మైరాముడికి నామినేషన్ పత్రాలను అందజేశారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా జె.రవి కుమార్, ప్రధాన కార్యదర్శిగా జి.భాస్కర్, కోశాధికారిగా ఎస్.సురాజ్ నబీ, లైబ్రేరియన్, సహాయ కార్యదర్శిగా ఎం.నరసరావు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి నెట్టేకల్, న్యాయవాదులు చంద్రశేఖర్, నారాయణస్వామి, మహేష్, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, కబీర్‌దాసు, నరసింహులు, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బకాయి సముదాయాల ఎదుట చెత్తా వాహనంతో నిరసన

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో, మొండి బకాయిలపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. కొంతకాలంగా వినూత్న కార్యక్రమాలతో పన్ను బకాయిదారులపై ఒత్తిడి తీసుకొస్తున్న అధికారులు, తాజాగా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానిక దేవనగర్‌లోని ఎంయస్9 లార్జ్ యాజమాన్యం, గత ఏడేళ్లుగా రూ.3,31,250లు నగరపాలకకు ట్రేడ్ లైసెన్స్ రుసుములను చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో, గురువారం సంబంధిత లార్జ్ ఎదుట అధికారులు చెత్త వాహనం నిలిపి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారుడు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నోరు విప్పని ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలపై ఎమ్మెల్యే పార్థసారథి నోరు మెదపడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సాబీర్ బాష, జిల్లా అధ్యక్షుడు సోమన్నలు ఆరోపించారు. మండల పరిధిలోని ఆరెకల్ గ్రామ సమీపంలో ప్రభుత్వం మెడికల్ కళాశాలను ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి బృందం గురువారం సందర్శిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదోనికి ఒక మెడికల్ కళాశాల ఏర్పాటుకై రూ.470 బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందిని, మొదటి విడతలో రూ.270 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగింది. 60శాతం శాతం వరకు పనులు పూర్తి కాగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 90 రోజులలోనే మెడికల్ కళాశాల నిర్మాణ పనులు యధావిధిగా నిలిపివేయడం జరిగిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో మెడికల్ కళాశాలను నడపలేమని ప్రైవేట్ సెక్టార్‌కి అప్ప చెబుతున్నామని ఆరోగ్యశాఖ మంత్రి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. ఎన్డీఏ సర్కార్ అధికారంలోకి రాకముందు మేం అధికారంలోకి వస్తే ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీట వేస్తాం, వైసిపి గవర్నమెంట్ వైద్య విద్యార్థులకు శాపంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 107, 108లను రద్దు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి రాగానే ప్రభుత్వ విద్య రంగాన్ని పూర్తిస్థాయిలో తుంగలో తొక్కుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు వత్తాసులో పలుకుతుందన్నారు. 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో ఒక మెడికల్ కళాశాల కచ్చితంగా ఉండాలని ఎన్ఎంసీ నామ్స్ చెబుతోంది, ఆదోని డివిజన్ ప్రాంతం దాదాపు 40 లక్షల జనాభా కలిగి ఉన్నప్పటికీ ఎందుకు మెడికల్ కళాశాలను నిర్వహించలేక పోతున్నారన్నారు. విద్యా శాఖ

మంత్రి నారా లోకేష్ నాడు యువ గళం పాదయాత్రలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి నేడు ఆ హామీలు అడిగితే దేవుడు అన్ని కోరికలు నెరవేర్చలేదని కాకమ్మ కథలు చెబుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారన్నారు. ఆదోని ప్రాంతానికి మెడికల్ కళాశాల వస్తే చాలామంది పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఇప్పటికైనా ఆదోని డివిజన్ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి మెడికల్ కళాశాల పనులు పున ప్రారంభించి, వచ్చే విద్యా మాసంలోపు తరగతులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలిసి వచ్చే విద్యార్థి సంఘాల్ని కలుపుకొని జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు ఉద్రికతం చేస్తూ, ప్రజా ప్రతినిధుల ఇల్లులు ముట్టడిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహా కార్యదర్శిలు, రంగస్వామి, శరత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు, దస్తగిరి, వీరేష్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు లింగప్ప, ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి శేఖర్,నాయకులు, శివ, మోహన్, రవి, వినయ్ పాల్గొన్నారు.

అన్న చెబితే సిద్ధమే..!

విశాలాంధ్ర - ఆదోని

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెబితే ఆదోని మున్సిపల్ చైర్పర్సన్ పదవికి రాజీనామా చేస్తానని చైర్ పర్సన్ శాంత అన్నారు. గురువారం స్థానిక కోట్ల సర్కిల్లో జగనన్న న్యాయం చేయాలని కోరుతూ దీక్షా శిబిరంలో చైర్ పర్సన్ శాంత దీక్ష చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ కౌన్సిలర్లు తనపై అవిశ్వాసం తీర్మానం కోసం బుధవారం జిల్లా కలెక్టర్ ను కలిశారని, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తనను సంప్రదించకుండా కేవలం డబ్బు కోసమే తనపై అవిశ్వాసం తీర్మానం పెట్టాలని వైస్ చైర్మన్ నరసింహులు కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు. వైసీపీ కౌన్సిలర్లతోపాటు జిల్లా అధ్యక్షుడు ఎస్సీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అవిశ్వాసంపై తనకు చెప్పాలని చైర్పర్సన్ అన్నారు. జగనన్న తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ కండువా మార్చేది లేదని మారని అన్నారు. తన భర్త సింహం నాగేంద్ర వేరే పార్టీ కండువా ఎందుకు వేసుకోవాల్సి వచ్చిందో, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి తెలుసన్నారు. వైస్ చైర్మన్ నరసింహులును చైర్ పర్సన్ చాంబర్లో కూర్చోని ఇవ్వకుండా చేసినందుకు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి తనపై లేనిపోని అవద్దాలను చెప్పి ఈ తతంగమంతా నడుపుతున్నాడని విమర్శించారు. చైర్స్ పర్సన్ చాంబర్ లో వైస్ చైర్మన్ నరసింహులు కూర్చోకూడదని చెప్పినందుకే తమపై కక్ష కట్టి ఇవన్నీ చేస్తున్నాడని, చైర్ పర్సన్ చాంబర్‌లో ఎవరు పడితే వారు, ఎప్పుడు పడితే అప్పుడు రాత్రి 11 గంటల వరకు పంచాయతీలు చేసేందుకు అదేమైనా లాడ్జ్ కాదని అన్నారు. వైసీపీ నాయకుడు నాగరాజు భార్య లోకేశ్వరిని మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నుకోవాలని, అప్పటి ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నిర్ణయించుకొని వారి ఎన్నికల కోసం డబ్బులు ముట్టడం జరిగిందన్నారు. అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయం నుండి మా పేరుతో సీల్డ్ కవర్లో లెటర్ రావడం వల్లే మాకు చైర్ పర్సన్ పదవి వచ్చిందని, అయినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి వల్లే వచ్చిందని ఊరంతా తాము చెప్పుకొని తిరిగామని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పదవి నుండి నన్ను దింపితే కొంతమంది కౌన్సిలర్లకు డబ్బులు వస్తాయని, కొంతమంది కౌన్సిలర్లలో ఒక్కో కౌన్సిలర్ కు రూ.1.50 లక్షలు, వైస్ చైర్మన్ నరసింహులు రూ.5 లక్షలు మాట అవ్వగా ప్రస్తుతానికి కొంతమంది కౌన్సిలర్లకి రు.50 వేలు చొప్పున వైసీపీ నాయకుడు చంద్రకాంత్ రెడ్డి చేతుల మీదుగా డబ్బులు అందడం జరిగిందని, డబ్బులు తీసుకున్న కొంతమంది కౌన్సిలర్లే తనతో చెప్పారని, మాజీ ఎమ్మెల్యే ఎంత తీసుకుంటారో తనకు తెలియదని చైర్పర్సన్ శాంతా ఆరోపణ చేశారు. చైర్ పర్సన్ పదవిపై మాజీ ఎమ్మెల్యే ఇంట్లో రాజీనామా చేయాలని నన్ను అడగగా ఎనిమిది నెలలు సమయం కావాలని తాను చెప్పడం జరిగింది లేదు, నాలుగు నెలల్లో రాజీనామా చేయాలని, లేదంటే కౌన్సిలర్లకి మద్దతు ఎవరికి ఉంటే వారిని చైర్పర్సన్‌గా ఎన్నుకుంటామని చెప్పడం జరిగింది. అంతలోనే కొంతమంది కౌన్సిలర్లకు డబ్బులు ఇవ్వడంతో తాను రాజీనామాకు సశేమీరా అన్నానని, మాపై నమ్మకం పెట్టి మాకు పదవి కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబితే తాను రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. తన తోటి కౌన్సిలర్

జగనన్నా..
న్యాయం చేయాలంటూ చైర్‌పర్సన్ శాంత దీక్ష

అయిన వైసీపీ కౌన్సిలర్లు తనపై అవిశ్వాసానికి వెళ్లడానికి తాను చేసిన తప్పేంటో జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను పేద చైర్పర్సన్ అని, తన దగ్గర డబ్బుల్లేవు తాను ఎవ్వరికీ ఇచ్చే స్థాయిలో లేనన్నారు. మమ్మల్ని ఈ పదవి నుండి దింపేందుకు వైస్ చైర్మన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. తనకు న్యాయం జరిగేంతవరకు లేదా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఎవరు ఊహించని విధంగా చైర్ పర్సన్ శాంతా పట్టణంలోని ప్రధాన కూడలిలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కౌన్సిలర్లకు వ్యతిరేకంగా దీక్షా శిబిరంలో కూర్చొని జగనన్న తనకు న్యాయం చేయాలని కోరడం, మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం, వైస్ చైర్మన్ నరసింహులపై ఆరోపణలు చేయడంతో వైసీపీ ఇంటి గొడవ ఊరంతా తెలిసేలా చేయడంపై ప్రజలు, రాజకీయ విశ్లేషకులు, మేధావులు, యువత పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 21, మార్చి 2025

వైభవంగా.. గోరంట్లశ్రీ లక్ష్మీమాధవుడి రథోత్సవం

విశాలాంధ్ర – కోడుమూరు: జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన గోరంట్ల శ్రీ లక్ష్మీమాధవస్వామి రథోత్సవ వేడుకలను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కోడుమూరు మండలంలోని గోరంట్ల గ్రామంలో వెలిసిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ లక్ష్మీ మాధవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో వేద పండితులు శ్రీ వందవాసి రాధాకృష్ణ చార్యుల ఆధ్వర్యంలో ఆగమశాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి,అమ్మవార్లకు అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం పురస్కరించుకొని రథాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో గజమాలలు వేసి అందంగా ముస్తాబు చేశారు. సాయంత్రం ఆలయ ఈవో గుర్రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త, పాలకమండలి సభ్యులతో కలిసి వేద పండితులు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను తీసుకొని ఆలయం వద్ద నుంచి డప్పు చప్పుళ్ళు, మేళతాళాలతో ఊరేగింపుగా తేరు మంటపం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ప్రత్యేక పూజలు చేసి, మహా మంగళహారతిచ్చి భక్తుల గోవిందా గోవిందా నామస్మరణల మధ్య రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి,అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కన్నడ భక్తులకు 23 ఏళ్లుగా అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర – కోడుమూరు : ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనార్థం కర్ణాటక రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పాదయాత్రగా వెళ్తున్న కన్నడ భక్తులకు 23ఏళ్లుగా ఎంతో శ్రమిస్తూ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని, ఇలాంటి వారు నూటికో.. కోటికో ఒకరు ఉంటారని బళ్లారి జిల్లా, కురుగోడు మండలం బాదనహట్టి మఠం పరమపూజ్య సద్గురు శ్రీ కరిబసవేశ్వర శరణు స్వామి అన్నారు.అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని భావించి ప్రతి ఏడాది మమ్మల్ని సాదరంగా ఆహ్వానించి ఆనందంగా సంతోషంతో అన్నప్రసాదం అందించి కర్ణాటక భక్తులైన మాకు సేవ చేస్తున్న ఎస్ జి విశాలాక్షి,ఎస్ జి శంకర్ బాబు దంపతులకు శ్రీశైలం జ్యోతిర్లింగ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆశీర్వ ంచారు. పట్టణంలోని స్థానిక పరప్ప మిల్లు ఆవరణలో ఈనెల 17వ తేదీ నుంచి కర్ణాటక రాష్ట్రం నుంచి శ్రీశైలం వెళ్తున్న పాదయాత్ర భక్తులకు అన్నప్రసాధ వితరణ కార్యక్రమాన్ని శంకర్ బాబు దంపతులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బళ్లారి జిల్లా కురుగోడు మండలం బాదనహట్టి మఠం పరమ పూజ్య సద్గురు శ్రీ కరి బసవేశ్వర శరణు స్వామి వారు వేలాది మంది భక్తులతో కలిసి స్వామి అమ్మవార్ల విగ్రహాలతో పల్లకి సేవగా శ్రీశైలం వెళ్తు గురువారం తెల్లవారుజామున పట్టణంలోని స్థానిక పరప్ప మిల్లు ఆవరణలోని అన్నదాన శిబిరానికి చేరుకున్నారు. అక్కడకి చేరుకున్న స్వామివారికి, పల్లకి సేవ భక్తులకు శంకర్ బాబు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ కరిబసవస్వామి భక్తులతో కలిసి జమ్మి చెట్టు కింద ప్రతిష్టించిన గణపతి, శివ లింగం, శ్రీ నాగేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, బసవేశ్వరస్వామి విగ్రహాలకు మహా రుద్రాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. సంగాల శివయ్య స్వామి, జంగం సర్వేశ్వరయ్య, భీముడు స్వామి, మోహన్ రెడ్డి, శేశి రెడ్డి, మోనిష్ ఆచారి, శివకుమార్, ఆస్పరి ఆర్ఎంపి నాగరాజు, ఎస్జీ సతీష్, ఆకుల రవి, డిష్ లక్ష్మన్న, ఆనంద్, ఆకుల ధనుంజయ, పరమేష్ పాల్గొన్నారు.

సమాజ సేవతోనే సంతృప్తి – మాజీ ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : సమాజ సేవతోనే సంతృప్తి కలుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. ప్రతి వ్యక్తి తన సంపాదనలో కొంత శాతం సమాజ సేవకు వినియోగిస్తే దేశం పురోగతి సాధిస్తుందని ఆయన అన్నారు. గురువారం నూతనంగా ప్రారంభించిన ఆయత్ ఫౌండేషన్ సేవా సంస్థ లోగోను తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజాన్ని తన కుటుంబంలా భావించినప్పుడే ప్రగతి ఫలాలు అందుతాయన్నారు. పోలీసు శాఖలో విశేష సేవలు అందించిన రిటైర్డ్ డియస్పీ మహబూబ్ బాష సమాజసేవా రంగంలోకి రావడం అభినందనీయమని అన్నారు. ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహబూబ్ బాష మాట్లాడుతూ ఒక మంచి సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో తాము ఈ సంస్థను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆనందరావు, రామమోహన్ రెడ్డి, వెంకట్రాముడు, నాగేశ్వరబాబు, సూర్యకుమార్, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక ఫార్మసీ కళాశాల అయిన డా.కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో బీఫార్మ, ఫార్మాడి ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బెంగళూరుకు చెందిన కోరో హెల్త్ కేర్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. 110 మంది విద్యార్థులు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూ పద్ధతిలో పాల్గొన్నారు. ఇందులో 38 మంది విద్యార్థులకు ఉద్యోగ ఎంపిక పత్రాలను ఇచ్చారు. కోరో హెల్త్ కేర్ కంపెనీకి చెందిన హెచ్ఆర్ మేనేజర్స్ క్లింటన్ రాజ్, సౌందర్. ఆపరేషన్ హెడ్స్ జయప్రకాశ్, రోహిన్ విద్యార్థులకు ఎంపిక పత్రాలను ఇచ్చారు. కళాశాల ఛైర్మెన్ డాక్టర్.కె.వి.సుబ్బారెడ్డి కరస్పాండెంట్ కె విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డా.బి.వి.రమణ, ప్లేస్ మెంట్ ఇంచార్జ్ డా.నిజాముద్దిన్, డా.కుసుమ కుమారి విద్యార్థులను అభినందించారు.

శివారు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర – కర్నూలు సీటీ : నగరంలోని శివారు ప్రాంతాల కాలనీల్లో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుం టామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. గురువారం ఆయన పెద్దపాడు రోడ్డులోని బోసిరెడ్డి కాలనీ, పోలీస్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ రెండోవ పటాలం అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషాతో కలిసి కాలనీల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని పోలీస్ అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. కాగా అంతకన్నా ముందు ఆయన ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు.

కర్ణాటక భక్తులకు భోజన వసతి

విశాలాంధ్ర – ఆదోని రూరల్: ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీశైలంలో జరిగే ఉగాది బ్రహ్మోత్సవాలకు ఆదోని మీదుగా శ్రీసైలనికి పాదయాత్రగా వెళ్లే భక్తుల కోసం భోజన వసతిని కల్పిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు అల్కురిమఠ మహర్షి విజయ్ కుమార్ స్వామి గురువారం ప్రకటన ద్వారా మీడియాకు తెలిపారు. ఈనెల 21 నుంచి 24 వరకు ఆదోని–ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులోని శ్రీ సరస్వతి అమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, పాదయాత్ర చేసే భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయవచ్చని విజ్ఞప్తి చేశారు. ఎంతో సంకల్పంతో అల్కురి మఠం మహర్షి కుటుంబంతో పాటు బంధువులు, స్నేహితుల దాతల సహాయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

మూడ్రోజుల శిక్షణా తరగతులు

విశాలాంధ్ర – పెద్ద కడబూరు: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సీడీపీఓ నరసమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు అందజేసే ప్రాధాన్యతను వివరించారు. పౌష్టికాహారం ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు విద్యను ఆట పాటల ద్వారా అందించాలని సూచించారు.

కొత్త ఫింగర్ ప్రింట్ స్కానర్లు పంపిణీ

విశాలాంధ్ర – పాములపాడు : మండలానికి సంబంధించి జీఎస్ డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయు అధికారు లందరికీ మండలంలోని మొత్తం 13 గ్రామ సచివాలయాలకు 119 ఫింగర్ ప్రింట్ స్కానర్స్ వచ్చాయని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. గురువారం వాటిని పింఛన్లను పంపిణీ చేసే అధికారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫింగర్ ప్రింట్ స్కానర్ వల్ల పింఛన్ లబ్ధిదారుని పింఛన్ అందిందా లేదా అనేది ఖచ్చితంగా తెలుస్తుందని, వీటి ద్వారా ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇవి ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర – హొళగుంద: ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురువాలంటూ టీడీపీ యువ నాయకుడు బిగిరిమల్లేష్ గౌడ గురువారం ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో ప్రత్యేక ఫాతిహాలు చెల్లించారు. స్వామివారికి మొక్కుబడిగ పూల చాదారు, గల్ఫను తీసుకొవెళ్లి దర్గాలకు సమర్పించారు. దర్గా ముజావర్లు, టీడీపీ నాయకులు టీడీపీ యువ నేతబి గిరి మల్లేష్ గౌడను శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించి స్వామివారికి చిత్రపటాన్ని సమర్పించారు. గిరి మల్లేష్ గౌడ దర్గా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్దార్, మహేష్, బసప్ప, సురేంద్ర నాయుడు, రాము, ముజావర్సాఫిర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ టీచర్లకు శిక్షణలు ప్రారంభం

విశాలాంధ్ర–గూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో శిశు సంక్షేమ అధికారులు శిక్షణ తరగతులు ప్రారంభించారు. గురువారం సీడీపీవో ఎన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ, పడాయి, శిక్షణలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎన్.జరీనా భాను అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. బాలికల సంరక్షణ, విద్యపై దృష్టి సాధించే విధంగా కార్యకర్తలు విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి చిన్నారికి ప్రతిరోజు కనీసం రెండు గంటల అధిక, నాణ్యత గల ప్రీ స్కూల్ బోధన అందించాలని కోరారు. శిక్షణ తరగతులు ఈ నెల 22 వరకు కొనసాగుతాయని తెలిపారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న రెవెన్యూ భవన్లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన వీడియో జర్నలిస్ట్ చిన్న స్మారకార్థం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బీపీ, ఈసీజీ, 2డీ ఎకో లాంటి విలువైన పరీక్షలు ఉచితంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. జర్నలిజం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ అంతస్తుగా అత్యంత ప్రాధాన్యత సంతరించు కుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ వైద్య సిబ్బందితోపాటు సీనియర్ జర్నలిస్టు రామస్వామి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర – హొళగుంద: నియోజక వర్గంలోని టిడిపి కార్యకర్తలకు ఎల్లవేళలా, ఎప్పుడు అండగా ఉంటామని టీడీపీ యువ నేత బి.గిరి మల్లేష్ గౌడ అన్నారు. స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో గురు వారం మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అధ్యక్షతనలో పార్టీ మండల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో టీడీపీ యువ నేత బి.గిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల కష్టాలతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకుల సమస్యలు తీర్చడానికి ప్రతి బుధవారం పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు పంపాపతి, ఆ దెప్పగౌడ, ఆదం, సురేంద్ర నాయుడు, అబ్దుల్ సుభాన్ మోయిన్, జాకీర్, తోక వెంకటేష్, దిడ్డి తిక్కస్వామి, కొలిమివాహీద్, హొన్నూ రప్ప, మహేష్, లింగంపల్లి శేషగిరి, ఎల్లార్తి మల్లికార్జున, బసప్ప, సర్దార్, దిడ్డి వెంకటేష్, చాగప్ప, శాలి మహబూబ్ బాష, శాలిఅమాన్, జనసేన, బిజెపి పార్టీ నాయకులు చిన్న, వి వీరేష్, ఉల్లిగన్న, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలో డెంగ్యూ కేసు నమోదు

విశాలాంధ్ర – గోనెగండ్ల: ఐకొండ గ్రామంలో డెంగ్యూ కేస్ నమోదు కావడంతో గ్రామంలో వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి చంద్రశేఖర్, గ్రామాన్ని సందర్శించారు. దోమల నివారణ కొరకు దోమల మందులు పిచికారి చేయించడం జరిగింది. గ్రామంలో మురికి కాలువలో మట్టి, చెత్త చెదారం, తీయడం జీరిగింది.గ్రామంలోఫాగింగ్ చేశారు. స్థానిక ఎంపీడీవో మణి మంజరి, ఈవోఆర్డీ అనంత సేన, గ్రామంలో తిరిగి సందర్శించి మెడికల్ క్యాంపును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో హనుమంతు, సూపర్వైజర్ పరమేశప్ప, ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పీ., ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఆఫీసర్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

వచ్చే నెల 12న పోతులింగేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలోని గజ్జిహల్లిలో ఏప్రిల్ 12వ తేదీన పొత లింగేశ్వర స్వామి మహారథోత్సవం సాయంత్రం ఐదున్నర గంటలకు జరుగుతుందని మాజీ జెడ్పీటీసీ సభ్యులు గజ్జెహల్లి తిమ్మారెడ్డి గురువారం తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన స్వామివారి ఉచ్చాయం నాలుగు గంటలకు జరుగుతుంది అని పల్లకి సేవ కార్యక్రమం అయిదు గంటలకు కొనసాగుతుందని అన్నారు. 12వ రథోత్సవం, 13న ఉదయం 10 గంటలకు వసంతోత్సవం కార్యక్రమాలు జరుగుతాయి అని సాయంత్రం 6:30 గంటలకు లంక దహన కార్యక్రమం జరుగుతుందన్నారు. రథోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని మహారథోత్సవానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కాంట్రాక్ట్ ఫార్మసీ ఆఫీసర్ ఉద్యోగ నియామకాలు తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: జిల్లాకు సంబంధించిన కాంట్రాక్ట్ ఫార్మసీ ఆఫీసర్ ఉద్యోగ నియామకాలు తాత్కాలికంగా రద్దు చేయబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో తెలియచేస్తూ ప్రాంతీయ సంచాలకులు వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం కడప జోన్ వారి పరిధి లోని కాంట్రాక్ట్ పార్మసీ ఆఫీసర్ ఉద్యోగునకు సంబందించిన నియామక (నియామకపు నెం 02/2025) ప్రక్రియ హైకోర్టు నుండి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగినది. హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చిన తరువాత మాత్రమే నియామక పక్రియ చేపడతాం అమె తెలిపారు. తర్వాత అధికారికంగా తదుపరి ఉత్తర్వులు వచ్చినప్పుడు మాత్రమే పరిస్థితిని సమీక్షించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోబడ తాయి. ఈ విషయాన్ని కాంట్రాక్ట్ పార్మసీ ఆఫీసర్ ఉద్యోగునకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్తులు హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి, అధికారిక సమాచారం కోసం వేచి ఉండాలని కర్నూలు జిల్లాకి చెందిన అభ్య ర్తులను కోరారు. ఏదైనా అదనపు మార్గదర్శకాలు ప్రభుత్వం నుండి వస్తే వెంటనే పత్రికల ద్వారా తెలుపుతామన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర బ్యూరో– కర్నూలు : కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని, ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సలాంఖాన్ ఎస్టీయూ భవనం నందు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయినప్పటికీ 12వ పీఆర్సీ నియామకం, మధ్యంతర భృతి, పెండింగ్ బకాయిలు, పెండింగ్ డీలు, సరెండర్ బకాయిలు, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో ఉందని, ఇది తగదని పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలల నుండి విద్యా సంస్క రణల పేరుతో ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ చైర్మన్ నియామకం చేపట్టాలని, 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలను, పెండింగ్ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, సీపీఎస్ జీపీఎస్లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి టీకే జనార్దన్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షఫీ ఉపాధ్యాయ కన్వీనర్ దేవదాసు, సీనియర్ నాయకులు ఇస్మాయిల్ సాహెబ్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఆర్యవైశ్యులకు ఉపాధి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం 2024–2025 సంవత్సరానికి సబ్సిడీతో కూడిన రుణాలను వివిధ వ్యాపారాల ఏర్పాటు చేసుకుని లబ్ది పొందేందుకు ఈ నెల 22వ తేదీ లోపు దరఖాస్తులను ఆన్లైన్ చేసుకోవాలని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఆ పైన డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉంటున్న 21 ఏళ్ల నుండి 60 ఏళ్ల వయసు లోపు వారికి కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డు వంటి పత్రాలతో ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని లక్ష రూపాయల నుండి రూ.5 లక్షల వరకు 40శాతం నుండి 50శాతం వరకు సబ్సిడీ రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జనరిక్ మందుల షాప్కి రూ.8 లక్షల వరకు 50శాతం సబ్సిడీతో కూడిన రుణాలను కార్పొరేషన్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలో మంచి నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంనీలకు ఆర్డబ్ల్యుఎస్ ఈఈ పద్మజ ఆదేశించారు. ఎండిఓ కార్యాలయంలో సర్పంచులు, గ్రామ కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడుతు నేరణికిలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న అక్కడ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మార్చి ప్రజలకు సక్రమంగా నీరు అందించడానికి చర్యలు చేపడతామన్నారు. ఆరో ప్లాంట్ మంజూరు చేసామని 15 రోజుల్లో గ్రామంలో మంచినీటి సమస్య తీరుస్తావన్నారు. హెూళగుంద నుండి చిన్నహేట, బీజీ హళ్లి, ఎల్లార్తి గ్రామానికి కొత్త పైపులైన్ ఏర్పాటుకు ఎంపీ నిధుల ద్వారా చేపట్టడానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ఎల్లార్తిలో సంపనిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సీపీడబ్ల్యూ స్కీం ద్వారా ప్రజలకు సక్రమంగా నీరు అందేలా చూస్తామని, కరువు ప్రాంతాలకు ఎక్కువ శాతం నీరు వదలడానికి సిబ్బందికి తాఖీదు స్పష్టం చేశారు. కోకిల తోటలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణం, ముద్దటమాగి, పెద్ద గోనెహాల్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మిస్తామని, సులువాయిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మార్చి గ్రామ ప్రజలకు సక్రమంగా నీరు అందిస్తామన్నారు. సమావేశంలో డి.మల్లిఖార్జున, ఎండీఓ విజయ లలిత, ఈఓ ఆర్డీ చక్రవర్తి, ఏఈ రామ్నీలా, సర్పంచులు డీఎస్ హేసా నుల్ల, గురుపాదమ్మ, మౌలాలి, గ్రామ కార్యదర్శులు రాజశేఖర్ గౌడ, రాజ్ కుమార్, షఫీ, రంగస్వామి, ఉమా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలతో ఓబులంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల కార్యక్రమం కింద ఓబులంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ క్వాలిటీ ప్రమాణాలతో నిలవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎన్ క్యూ ఏఎస్ కార్యక్రమం కింద చేపట్టిన సర్వేలో పదింటిలో నంద్యాల జిల్లాలో ఓబులంపల్లి నిలిచింది. ఓబులం పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం 84.5శాతం క్వాలిటీ ప్రమాణాలతో ముందంజలో నిలబడింది. క్వాలిటీ ప్రమాణాలను నిలబెట్టిన డాక్టర్ అశోక్ కుమార్ను అభినందిస్తున్నామని ఎన్ఆర్ఐ, మండల టిడిపి నాయకులు గౌరు రామకృష్ణారెడ్డి అన్నారు. గ్రామ ప్రజలతో మమేకమై పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు అభినందనీయులు అన్నారు. అలాగే శోభమ్మ కాలనీలోని ప్రభుత్వ భవనాల కు వెళ్లేందుకు రహదారుల ఏర్పాటు అభివృద్ధి కోసం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో పనులు పూర్తి చేస్తామని రామకృష్ణారెడ్డి గురువారం తెలిపారు.

ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : ఈరోజు జరిగిన అసెంబ్లి సమావేశాల్లో బేడ బుడగజంగం కులాన్ని ఎస్సి జాబితాలో చేర్చాలని కేంద్రానికి లేఖ రాసి పంపించామని స్పష్టంగా బేడ బుడగజంగాల గురించి మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బేడ బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గ రాముడు కృతజ్ఞతలు తెలిపారు. బేడ బుడగజంగం కులము గురించి అసెంబ్లీలో ఇంత స్పష్టంగా మాట్లాడడానికి మన బుడగజంగం నాయకులు ఎంతో కష్టపడి నిరంతరం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబులను కలుస్తూ వారికి తమ సమస్యను వివరిస్తూ గుర్తు చేసిన బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడుకు బేడ బుడగజంగాలు ధన్యవాదములు తెలిపారు.

విద్యార్థులకు ఫోక్సో యాక్ట్ పై అవగాహన

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: న్యాయ సేవా అధికార సంస్థ వారు పసుపుల నందున్న గవర్నమెంట్ హై స్కూల్ లో పోక్సో యాక్ట్పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా ఎక్సైజ్ మెజిస్ట్రేట్ జి.సరోజనమ్మ, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్కడి పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 ఏళ్లలోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ పోక్సో కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు.

రికవరీ అనంతరమే తిరిగి నిర్వహించాలి

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని యర్ర గుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన వేలం పాటలు వాయిదా పడ్డాయి. ఈ వో హరిలీల సర్పంచ్ అయ్యలూరి సుభాన్ వలి అధ్యక్షతన నిర్వహించిన గ్రామపంచాయతీ వేలం పాటల కు నంద్యాల జిల్లా డిఎల్పిఓ రాంబాబు, ఈ ఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ హాజరయ్యారు. సంత మార్కెట్కు గత సంవత్సరం పాడిన అధిక వేలంపాట రుసుము కన్నా సుమారు నాలుగు లక్షల రూపాయలు తగ్గించినప్పటికీ పది లక్షలకు కూడా ఎవరు ముందుకు రాకపోవడం జరిగిందన్నారు. డైలీ మార్కెట్ ఒక లక్షా ఎనభై ఐదు వేలు గత సంవత్సరం అధిక వేలం పాటను నేడు సర్కారీ వారి పాట లక్ష85,000 నుండి ప్రారంభించగా ఎవరూ ముందుకు రాకపోవ దంతో సంత మార్కెట్, డైలీ మార్కెట్ వేలం పాటలు వాయిదా వేసినట్లు తెలిపారు. కబేలా మార్కెట్ సంబంధించి ఒక లక్ష 76వేలకు కే నాగన్న అధిక వేలం పాటలో కైవసం చేసుకున్నట్లు ఈఓ పేర్కొ న్నారు. తిరిగి ఈనెల 24సోమవారం సంత మార్కెట్ కు డైలీ మార్కెట్కు బహిరంగ వేలం పాట నిర్వహించనునట్లు పేర్కొన్నారు. గతంలో అధిక వేలం పాటలు పాడి టాక్స్ వసూలు చేసుకుని గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన వేలం పాట సొమ్ము రికవరీ చేసుకున్న తర్వాతనే వే చెల్లించకుండా ఉన్నవారి వద్ద నుండి రికవరీ చేసుకున్న తర్వాతనే వేలం పాటలు నిర్వహి ంచాలని ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి, టిడిపి నేత ఎదుర్ల నాగేశ్వరరావు, డిఎల్పిఓను కోరారు. ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం నోటీ సులు జారీ చేసి బకాయిపడ్డ వారి నుండి నగదు ను రికవరీ చేసుకుంటామని డిఎల్పిఓ రాంబాబు టిడిపి నేతలకు హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .